గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, జనవరి 4: తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలికల) నర్మెటలో 2024-25 విద్యా సంవత్సరంలో 5వ తరగతి ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు జనవరి 6లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ కంభంపాటి కవిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడానికి ప్రతిరోజూ డిజిటల్ తరగతులు నిర్వహించడంతో పాటు ఇంగ్లిష్, హిందీ, తెలుగు భాషా నైపుణ్యాలను నేర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడానికి ప్రతి శనివారం కల్చరల్ ఆక్టివిటీస్, వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

12నుంచి ఉమ్మడి జిల్లాస్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలు

పాలకుర్తి, జనవరి 4: యువచైతన్య యూత్ ఆధ్వర్యంలో పాలకుర్తిలో ఈ నెల12 నుంచి 14 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి రూ.20వేలు, రెండో బహుమతి రూ.15వేలు, మూడో బహుమతి రూ.10వేలు, నాల్గవ బహుమతి రూ.8వేలు, ఐదో బహుమతి రూ.6వేలు, ఆరో బహుమతి రూ.4వేలు ఇవ్వనున్నుట్లు తెలిపారు. బెస్ట్ రైడర్, బెస్ట్ డిఫెండర్, బెస్ట్ ఆల్ రౌండర్‌కు రూ. వెయ్యి చొప్పున అందించనున్నట్లు పేర్కొన్నారు.

రేపటి నుంచి సేవాలాల్ సేన ఆధ్వర్యంలో..

సేవాలాల్ సేన ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ స్థాయిలో ఈ నెల 6, 7 తేదీల్లో మండలంలోని నారబోయినగూడెంలో కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ తెలిపారు. మొదటి బహుమతి రూ.8016, రెండో బహుమతి రూ.6016, మూడో బహుమతి రూ.4016, నాల్గవ బహుమతి రూ.2016 ఇవ్వనున్నట్లు తెలిపారు. మూడావత్ గణేశ్, మాలోత్ సురేశ్‌బాబు, దిలీప్, అర్జున్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ తెలుగు మహా సభలకు ఆహ్వానం


భుజేందర్, ఉపేందర్

పాలకుర్తి, జనవరి 4: ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఈనెల 5నుంచి 7 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమహేంద్రవరంలో నిర్వహించనున్న అంతర్జాతీయ రెండో తెలుగు మహా సభలకు మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన కవి, కళాకారుడు పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షుడు మాన్యపు భుజేందర్, కార్యదర్శి దేవసాని ఉపేందర్‌కు ఆహ్వానం అందింది. గురువారం సారస్వత్ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేవీవీ సత్యనారాయణరాజు, గజల్ శ్రీనివాసులు ఆహ్వాన పత్రిక అందజేశారు. భుజేందర్ గతంలో తాడేపల్లిగూడెంలో 30 గంటల 30నిమిషాల 30 సెకండ్ల పాటు కవితాగానం చేశారు. సాహితీ బ్రహోత్సవాల్లో 48గంటల పాటు జరిగిన ప్రపంచస్థాయి కళా ఉత్సవాల్లో పాల్గొన్నారు.

కబడ్డీలో ప్రతిభ చూపిన క్రీడాకారులు

జిల్లాస్థాయి జూనియర్ కబడ్డీ జట్టు ఎంపిక

11 నుంచి 14వరకు రాష్ట్రస్థాయి పోటీలు

రఘునాథపల్లి, జనవరి 4: మండల పరిధి నిడిగొండ గ్రామంలోని సెయింట్ పీటర్స్ ఫౌండేషన్ హైస్కూల్‌లో గురువారం జిల్లా స్థాయి జూనియర్ బాలబాలికల కబడ్డీ ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లాలోని 12మండలాల నుంచి 300మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపికైన వారికి ధర్మకంచ జిల్లా పరిషత్ స్కూల్‌లో ఈ నెల 5నుంచి 10వరకు కోచింగ్ క్యాంపు నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వై కుమార్‌గౌడ్ తెలిపారు. అలాగే ఈ నెల11 నుంచి 14వరకు సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన కబడ్డీ క్రీడాకారులకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్య, కోశాధికారి ఎదునూరు ఉప్పలయ్య, స్కూల్ గేమ్స్ సెక్రటరీ పీ నరేందర్‌గౌడ్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ టీ వెంకటేశ్వర్లు, పాఠశాల కరస్పాండెంట్ ఉపేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అపరంజని, వ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర్ రాజు, సురేందర్ శుభాకాంక్షలు తెలిపారు.

టీపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

చిల్పూరు, జనవరి 4: మండలంలోని పల్లగుట్ట పాఠశాలలో గురువారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం చిల్పూరు మండలశాఖ ఆధ్వర్యంలో 2024 క్యాలెండర్, డైరీలను రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మారుజోడు నర్సింహారావు అధ్యక్షతన ఆవిష్కరించారు. కార్యక్రమంలో జీహెచ్ఎం పల్లగుట్ట ప్రధానోపాధ్యాయుడు కే నర్సింహారెడ్డి, సంఘం సభ్యులు కాంత్రి, కృతాత్మ మూర్తి, ఉపాధ్యాయులు రామ్మూర్తి, చంద్రశేఖర్‌రెడ్డి, లక్ష్మి, వనజా, రాణి, రోజ, రమాదేవి పాల్గొన్నారు.

23వ వార్డులో తనిఖీ చేస్తున్న కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

30వ వార్డులో ప్రజాపాలన కేంద్రాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జమున

ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

- **కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య**
- **మున్సిపల్ కేంద్రంలో ప్రజా పాలన కేంద్రాల పరిశీలన**

జనగామ చౌరస్తా, జనవరి 4: జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 23వ వార్డు నెహ్రూపార్కు ఏరియా సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దరఖాస్తులను స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తును నింపేక్రమంలో ఏవైనా సందేహాలు ఎదురైతే నివృత్తి చేయడానికి ప్రతి కేంద్రం వద్ద ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని కేంద్రాల్లో ప్రజలకు సరిపడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయని, చివరి దరఖాస్తు స్వీకరించే వరకు సంబంధిత అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. కౌంటర్ల వద్ద తాగు నీరు, కుర్చీలు, టెంట్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

ఆరో రోజు 2,545 దరఖాస్తులు

'ప్రజాపాలన' అభయ హస్తం కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీల పథకానికి 6వ రోజు జనగామ పట్టణంలోని 17, 23, 29, 30వ వార్డుల్లో లబ్ధిదారుల నుంచి మొత్తం 2,545 దరఖాస్తులు స్వీకరించినట్లు మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ చంద్రమౌళి తెలిపారు. ఇందులో 2011 దరఖాస్తులు ఆరు గ్యారెంటీల పథకానికి సంబంధించినవి కాగా, మరో 534 దరఖాస్తులు రేషన్‌కార్డు, ఇతరాత్ర వాటికి సంబంధించినవని తెలిపారు. పట్టణంలోని నాలుగు వార్డుల్లో నిర్వహించిన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునా లింగయ్య పరిశీలించారు. అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, వార్డుల కౌన్సిలర్లు జక్కుల అనితా వేణుమాధవ్, ముస్త్యాల దయాకర్, బొట్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు ఊడ్గుల నర్సింహులు, తిప్పారపు విజయ్ కుమార్, పులి భరత్, పట్టణ సోషల్ మీడియా ఇన్‌చార్జి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు 15, 16, 19, 26వ వార్డుల్లో 'ప్రజాపాలన' దరఖాస్తుల స్వీకరణ

జనగామ చౌరస్తా, జనవరి 4: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన' అభయ హస్తం ఆరు గ్యారెంటీలకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు జనగామ పట్టణంలోని 15, 16, 19, 26వ వార్డుల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి నిర్వహించనున్నట్లు మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ చంద్రమౌళి గురువారం తెలిపారు. 15వ వార్డులో హౌసింగ్ బోర్డు కాలనీ, 16వ వార్డులో ధర్మకంచ మినీ స్టేడియం, 19వ వార్డులో గణేశ్‌వాడ స్కూల్, 26వ వార్డులో బస్తీ దవాఖాన వద్ద దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. అదేవిధంగా శనివారం చివరిరోజు పట్టణంలోని 18, 24 వార్డుల్లో ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరిస్తారన్నారు. 18వ వార్డుకు సంబంధించి గణేశ్‌వాడ స్కూల్, 24వ వార్డులో నెహ్రూపార్కు ఏరియా సెయింట్ మేరీస్ హైస్కూల్ (బాలాజీ స్వీట్ హౌజ్ వెనుక) దరఖాస్తులు తీసుకుంటారని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ కోసం ఒక్కో వార్డుకు ఒక టీమ్ లీడర్‌ను నియమించి స్త్రీ, పురుషులకు వేర్వేరుగా ప్రత్యేక కౌంటర్లను అధికారులు ఏర్పాటు చేశారని, ప్రతి కేంద్రం వద్ద ప్రజలకు అవసరమైన దరఖాస్తు ఫారాలతో పాటు తాగునీరు, టెంట్లు, కుర్చీలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మట్టిని తరలిస్తున్న ఎనిమిది మందిపై కేసు

తరిగొప్పుల, జనవరి 4: మండలంలోని అబ్దుల్‌నాగారం శివారు కస్తూర్బా బాలికల విద్యాలయం సమీపం నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఎనిమిది మందిని గురువారం తరిగొప్పుల పోలీసులు అదుపులోకి తీసుకొని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేశ్ తెలిపారు. గ్రామానికి చెందిన మూల నరేశ్ (35)తన జేసీబీతో మరో ఏడుగురు వ్యక్తులతో కలిసి ట్రాక్టర్‌లో మట్టిని మరియపురం తరలిస్తుండగా, పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమం కోసమే 'ప్రజా పాలన'

- **పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక**
- **అదనపు కలెక్టర్ సుహాసిని, డీఆర్డీవో మొగిలప్ప**

పాలకుర్తి రూరల్, జనవరి 4: ప్రజల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని అదనపు కలెక్టర్ వీ సుహాసిని, మండల ప్రత్యేక అధికారి, డీఆర్డీవో మొగిలప్ప అన్నారు. గురువారం మండలంలోని కోతులబాధ, పెద్దతండా బీ, మల్లంపల్లి, విస్నూరు, ముత్తారం, సిరిసన్నగూడెం గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం మండల ప్రత్యేకాధికారి మాట్లాడుతూ.. ప్రజాపాలనలో ఎలాంటి పైరవీలకు తావులేదని, లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ, వైద్య సిబ్బందితో ప్రత్యేక కమిటీలు వేశామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ టీ వెంకటేశం, ఎంపీడీవో వనపర్తి ఆశోక్‌కుమార్, సీడీపీవో జయంతి, మిషన్ భగీరథ డీఈ కూనమల్ల సంధ్యారాణి, ఎంపీవో రవికుమార్, సర్పంచులు గాదరి యాదమ్మ, ఉపసర్పంచ్ వల్లాల స్వామి, గిరగాని హేమలత, జర్పుల మోజీ బాలూనాయక్, హరినాయక్, కల్వల భాస్కర్‌రెడ్డి, కొత్త కరుణ, ఎంపీటీసీ తాళ్ల సోమనారాయణ, కోడిశాల యాదగిరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి..

బచ్చన్నపేట: ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ, మండల ప్రత్యేకాధికారి ఇస్మాయిల్, బాలకృష్ణ అన్నారు. మండలంలోని గంగాపూర్, నాగిరెడ్డిపల్లి, లింగంపల్లి, మన్‌సాన్‌పల్లి గ్రామాల్లో సర్పంచులు బంధారపు సుశీల, భవానీ శశిధర్‌రెడ్డి, మల్లేశం, పంజాల తారా శ్రీధర్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభల్లో వారు పాల్గొని మాట్లాడారు. దరఖాస్తు ఫారాల్లో పూర్తి సమాచారం నింపాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాజశేఖర్, రాధాకృష్ణ, కరుణాకర్, కిరణ్‌కుమార్, అధికారులు రాజ్‌కుమార్, శ్రీనివాస్, రవి, జగదీశ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మనోహర, కవిత, నాయకులు తిరుపతిగౌడ్, శ్రీధర్ గౌడ్, గీస సందీప్, ప్రకాశ్, వినయ్, శేఖర్, శశిధర్‌రెడ్డి, మల్లేశం, రాధ, కారోబార్లు బాబుగౌడ్, శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, వీవోఏలు పాల్గొన్నారు.

రఘునాథపల్లి: ఎల్లారెడ్డిగూడెం గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ యుగేంధర్

చిల్పూరు : కృష్ణాజిగూడెంలో దరఖాస్తులు అందజేస్తున్న నాయకులు

సంక్షేమ పథకాల అమలుకు కృషి..

రఘునాథపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని తహసీల్దార్ యుగేంధర్ అన్నారు. మండలంలోని ఎల్లారెడ్డిగూడెం, కుసుంబాయితండా, లక్ష్మీతండా, పొట్టిగుబ్బడితండా, మల్లంపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దరఖాస్తులను పరిశీలించి అర్హులకు పథకాలు అందేలా చేస్తామన్నారు. ఎంపీడీవో ఆసీం, ఎంపీవో వెంకటేశ్వర్లు, మడికంటి మధు, మడికంటి మధు, పయ్యావుల లావణ్య, శాగ నాగరాజు, రమేశ్‌నాయక్, గుగులోత్ రేణుక పాల్గొన్నారు.

దేవరుప్పలలో 10,919 దరఖాస్తులు

దేవరుప్పుల: మండలలోని గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో మొత్తం 10,919 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో ఉమామహేశ్వర్ తెలిపారు. గురువారం పొట్టిగుట్టతండా, లకావత్‌తండా, మాదాపురం, లకావత్ తండా తూర్పు జీపీల పరిధిలో గ్రామసభలు నిర్వహించగా అధికారులు దరఖాస్తులు స్వీరించారు. పొట్టిగుట్ట తండాలో 79, లకావత్ తండాలో 168, మాధాపురంలో 222, లకావత్ తండా తూర్పులో 168 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

లింగాలఘనపురంలో 1,214 దరఖాస్తులు..

లింగాలఘనపురం: మండలంలోని గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. జీడికల్‌లో 3 కౌంటర్లు ఏర్పాటు చేయగా 450 దరఖాస్తులు వచ్చాయి. రామచంద్రగూడెంలో 2కౌంటర్లలో 130, కిష్టగూడెంలో 2కౌంటర్లలో 152, పటేలుగూడెంలో 4కౌంటర్లు ఏర్పాటు చేయగా 482, మొత్తం 1,214 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. పటేలుగూడెంలో దరఖాస్తుల స్వీరణను జేసీ సుహాసిని పరిశీలించారు. కార్యక్రమాల్లో సర్పంచులు పరకాల రాజు, నాయిని వాణీ సురేందర్‌రెడ్డి, లోనె భవానీ రాంబాబు, పెండ్లి దేవేంద్రా మోహన్‌రెడ్డి, వైస్ఎంపీపీ కొండబోయిన కిరణ్‌కుమార్, ఎంపీటీసీ తీగల సిద్దూగౌడ్ , ప్రత్యేకాధికారులు లత, శంకరయ్య, తహసీల్దార్ వినయలత, ఎంపీడీవో సురేందర్‌నాయక్, ఎంపీవో మల్లికార్జున్, ఏవో వెంకటేశ్వర్లు, ఏఈలు శంకరయ్య, శ్రీనివాస్, రోహిణి, జాన్సీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హంసమ్మ, సావిత్రి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి..

జనగామరూరల్: ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేకాధికారి చౌడేశ్వరి అన్నారు. అడవికేశ్వాపూర్‌తో పాటు గోపిరాజ్‌పల్లి, ఎర్రకుంటతండా, పెద్దతండా (ఎం)లో నిర్వహించిన గ్రామసభల్లో ఆమె మాట్లాడారు. తహసీల్దార్ వెంకన్న, ఎంపీవో ఉప్పుగల్లు సంపత్‌కుమార్, సర్పంచ్ బానోత్ జయరాం, గుగులోత్ మంజుల, లచ్చిరాంనాయక్, కృష్ణారెడ్డి, అధికారులు భిక్షపతి, మాధవరెడ్డి, అనిల్, సౌమ్య, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు..

నర్మెట: ప్రజాపాలన గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఖాజానయీముద్దీన్ అన్నారు. అమ్మాపురం, లోక్యతండా, సూర్యబండతండాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలను ప్రత్యేకాధికారులు దామోదర్ రావు, సివిల్‌సప్లయ్ డీఎం ప్రసాద్ ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీవో అరవింద్, ఏపీఎం రమాదేవి, ఏపీవో రవీందర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

చిల్పూరు: అర్హులైన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జి తీగాల మహేందర్, మండల అధ్యక్షుడు గడ్డమీది సురేశ్ అన్నారు. గురువారం కృష్ణాజిగుడెంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణను వారు ప్రారంభించి మాట్లాడారు. పార్టీ జిల్లా కార్యదర్శి మర్రి దుర్గాప్రసాద్, జిల్లా నాయకుడు సాదంగట్టయ్య, ఉపాధ్యక్షుడు పుట్ట కిరణ్‌రెడ్డి, అధికార ప్రతినిధి తౌటి సునిల్, మండల నాయకులు యాదగిరి, మల్లారెడ్డి, యశ్వంత్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారులు కోర్నెల్, రమేశ్, తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, ఎంపీవో మధుసూదనాచారి, కార్యదర్శులు రామ్ బాబు, బాపునాయక్, రంగారెడ్డి పాల్గొన్నారు.

అర్చకుడి విగ్రహావిష్కరణ

- **రాముడి సేవలో 52 ఏండ్లు తరించిన రంగాచార్యులు**
- **అర్చకుడిగా, పురోహితుడిగా, వైద్యుడిగా ప్రజల మనసులో స్థానం**

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 4: 52 ఏండ్లపాటు రాముడి సేవలో తరించి, గ్రామస్తుల తలలో నాలుకలా మెలిగిన అర్చకుడికి గుడి కట్టించి విగ్రహం ఏర్పాటు చేయగా, గురువారం వేద పండితుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని తాటికొండలో తాను కాలం చేసే వరకు అర్చకుడిగా, పురోహితుడిగా, వైద్యుడిగా ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించాడు సౌమిత్రి రంగాచార్యులు. ఆయన జ్ఞాపకార్థంగా రాముల వారి ఆలయ సమీపంలో ప్రజల కోరిక మేరకు వారి సహకారంతో రంగాచార్యుల కుమారులు కృష్ణమాచార్యులు, రామాచార్యులు ఆలయం నిర్మించి, విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గురువారం వరంగల్ భద్రకాళి ఆలయ ప్రధానార్చకుడు భద్రకాళి శేషు, హైదరాబాద్‌కు చెందిన వేదపండితుడు కిశోర్ స్వామి, భద్రాచలం ప్రధానార్చకుడు అమరవాది మురళీ కృష్ణమా చార్యులు ముఖ్య అతిథులుగా హాజరై రంగాచార్యుల విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో రంగాచార్యుల సతీమణి కృష్ణకుమారి, కుమారులు సౌమిత్రి కృష్ణమాచార్యులు, రామాచార్యులు, కూతురు వకులమాల, వరుణా చార్యులు, రిటైర్డ్ ఎస్పీ సౌమిత్రి మాధవాచార్యులు, సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి, మండల వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, గ్రామ ముఖ్యులు రాపోలు మధుసుధన్ రెడ్డి, ఐలోని సుధాకర్, సానాది రాజు, మాజీ వార్డు సభ్యుడు అక్కనపల్లి అంజయ్య, టీచర్ రాము, అక్కనపల్లి సత్తయ్య, అక్కనపల్లి వెంకటయ్య, విజేందర్ రెడ్డి, బొంకూరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రంగాచార్యుల విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న వేద పండితులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, the undersigned VANAM KALAVATHI (New Name), previously called VANAM KALAVATI (Old Name), residing at H.No. 10-9-95/A, Girmajipeta, Warangal City & Dist.- 506002, T.S., and solemnly declare.
NTW-13596

CHANGE OF NAME
★I, PENDEM SAVITRI, R/o. 4-77, LIC Colony, Vidyaranyapuri, Warangal-506 009, T.S. Changed My Name as PONNALA SAVITHRI, W/o. Ponnala Shyamsunder.
NT-319318

★సుబేదారి నందు గల గర్ల్స్ హాస్టల్ ఫర్నిచర్‌తోని అమ్మబడును. హాస్టల్లో ఉండి వంట చేయుటకు వంట మనిషి కావలెను. (లేడీస్). సంప్ర: 8328620934.
NTW-321540

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403

WANTED HOSPITAL STAFF
★GNM Nurses, Duty Doctors & OT Assts. Cont: GUARDIAN HOSPITAL, Mulugu 'X' Road, Warangal. Time: 12pm to 2pm.
NTW-0334

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 4: మండల కేంద్రంలోని ఐదో వార్డులో ఎఫ్ఎఫ్‌సీ నిధులు రూ.4లక్షలతో, 5వ వార్డులోని మోడల్ కాలనీలో రూ.6 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల పనులను గురువారం సర్పంచ్ తాటికొండ సురేశ్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏదునూరి సత్యం, వార్డు సభ్యులు రమేశ్‌కుమార్, కుంబం నరెందర్, వేణు, సుమలతా అశోక్, కుంబం కుమార్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ సురేశ్ కుమార్

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

బచ్చన్నపేట, జనవరి 4: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం తహసీల్దార్ విశాలాక్షి సంఘం రాష్ట్ర కార్యదర్శి ముశిని వేణుగోపాల్, మండల అధ్యక్షుడు భాస్కరుని పృథ్వీరాజ్, కార్యదర్శి నవీన్‌కుమార్‌తో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతి ఉపాధ్యాయుడు నిబద్ధతతో పని చేసినప్పుడే సమాజం అన్ని రంగాల్లో ముందుకు పోతుందన్నారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. కార్యక్రమంలో అశోక్, విష్ణుకుమార్, శ్రావన్‌కుమార్, సంగీతమాధురి పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ విశాలాక్షి

ఎన్నికైన ఎంఎస్ఎఫ్ జిల్లా నూతన కమిటీ నాయకులు

ఎంఎస్ఎఫ్ జిల్లా కమిటీ ఎన్నిక

అధ్యక్ష, కార్యదర్శులుగా ఉదయ్ కిరణ్, శ్రావణ్‌కుమార్

జనగామ చౌరస్తా, జనవరి 4: జనగామ పట్టణంలోని విజయ వేడుకల మందిరంలో గురువారం మాదిగ విద్యార్థుల సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) జాతీయ అధ్యక్షుడు సీహెచ్ సోమశేఖర్ హాజరై మాట్లాడారు. అనంతరం జిల్లా నూ తన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా గందమల్ల ఉదయ్ కిరణ్, వ